క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతం

భాగ్యనగర్‌కాలనీ: విద్యుత్ మరమ్మతు కారణంగా వెస్టన్ హిల్స్ ఫీడర్ పరిధిలోని హెచ్‌ఎంటీహిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8.30 నుంచి 9.30 గంటలకు వరకు అడ్డగుట్ట ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

సమస్యల పరిష్కారానికే పాదయాత్ర



పాపిరెడ్డినగర్‌లో చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న గజ్జల యోగానంద్, బీజేపీ నాయకులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్‌లో గురువారం బీజేపీ నాయకుడు గజ్జల యోగానంద్ పాదయాత్ర చేశారు. సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర 27వ రోజుకు చేరుకుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని డ్రైనేజీ, రోడ్లు తదితర సమస్యలను నేరుగా తెలుసుకున్నానని తెలిపారు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కార్యదర్శి విజిత్ వర్మ, డివిజన్ ఇన్‌చార్జ్ నరేందర్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీలత, బూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి



పార్కు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబూరావు

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ ధనలక్ష్మి సెంటర్ పార్కు పనులను గురువారం మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్కు పనులను, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా పక్కనే ఉన్న కల్వర్టు పనులను కూడా పరిశీలించారు. స్థానికులకు ఇబ్బంది కలగకుండా సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ఆనంద్, ఏఈ శ్రీనివాస్, నాయకులు దినేష్, రావెల్, జాన్, మహేష్, భాస్కర్‌రావు, దీపు, సాయి, సుధీకర్, సుశీల్, శారద తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్‌ను ఆదర్శ డివిజన్‌ను తీర్చిదిద్దుతా



డ్రైనేజీ వ్యర్థాల తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఈనాడు సెవెన్‌హిల్స్ టెంపుల్ రోడ్డులో డ్రైనేజీల్లో వ్యర్థాలను తొలగించాలని కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు గురువారం అధికారులను ఆదేశించారు. హైదర్‌నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజీవ్, వర్కు ఇన్‌స్పెక్టర్ మహదేవ్, సీవరేజ్ సూపర్‌వైజర్ నరేంద్ర, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత హిందూ మహాసభ కార్యాలయం ప్రారంభం



కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ కాలనీలో భైలూర్ యోగీష్ ప్రభు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అఖిల భారత హిందూ మహాసభ కార్యాలయాన్ని గురువారం మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కమలేష్ మహారాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓం శ్రీ మాతా, తణుకు, శ్రీవిశ్వాత్మానంద స్వామి జీ, భద్రాచలం, అఖిల భారత హిందూ మహాసభ తెలంగాణ అధ్యక్షుడు ఆత్మానంద స్వామి జీ, చిలుకూరు. శ్రీ వీర ధర్మజ స్వామిజీ ఛత్రపతి శివాజీ యువసేన, గోపాల్‌చారి, నవీన్ యోగా గురుజీ పాల్గొన్నారు.

హామీలకే పరిమితం!

ఇలాగే వదిలేస్తే చెరువు ఉనికే ఖతం

- నాడు తాగునీటి అవసరాలు తీర్చిన చెరువు
- నేడు కాలుష్యకాసారంగా మారిన వైనం
- నేరుగా చెరువులోకి కలుస్తున్న మురుగు
- దుర్గంధంగా చెరువు పరిసరాలు
- దుర్వాసనతో స్థానికులకు ఇబ్బందులు
- సుందరీకరణను గాలికొదిలేసిన ప్రజాప్రతినిధులు



మురికి కూపంగా మారిన సున్నం చెరువు



చెరువులో కలుస్తున్న రసాయనాలు





చెరువులో పేరుకుపోయిన చెత్తాచెదారం

మోతీనగర్: ఐదు దశాబ్దాల క్రితం బోరబండ పరిసర ప్రాంతవాసులకు తాగునీరు అందించిన ఘనత నాడు సున్నం చెరువుకు దక్కింది. నేడు అది చెత్తాచెదారంతో అంధవిహీనంగా తయారైంది.అల్లాపూర్ డివిజన్ పద్మావతినగర్‌లోని సున్నం చెరువు నాడు సుద్దులవాగుగా పిలువబడిన చెరువులోని నీటిని మాదాపూర్, అల్లాపూర్, బోరబండ వాసులతో పాటు పలు ప్రాంత వాసులు తాగునీరుగా వాడుకునేవారు. నేడు అది మురుగు నీరు, వ్యర్థాలతో నిండిపోయి పశువులు సైతం తాగటానికి వీలు లేకుండా తయారైంది. గత పాలకులు దీనిని నిర్లక్ష్యంగా వదిలేయడంతో కాలుష్యానికి మారుపేరుగా తయారైందని సమీప నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ చెరువు గట్టుపై నుంచి హైటెక్ సిటీకి మార్గమధ్య దారి కావటంతో రాత్రి, పగలు తేడా లేకుండా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఇతర రంగాల వారు రాకపోకలు కొనసాగిస్తుంటారు.

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాల పేరుతో సుందరీకరణలోకి తెచ్చారు. కానీ నగరం నడిబొడ్డున ఉన్న సున్నం చెరువును మాత్రం పట్టించుకోలేదు.
- ఎట్టకేలకు కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబిహా బేగం కృషితో చెరువు పరిరక్షణకు కంచెను ఏర్పాటు చేయించారు.
- గతంలో చెరువుకు సమీపంలో ఉన్న గాయత్రినగర్‌లో జరిగిన సమావేశానికి నాటి – నేటి కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి కేటీఆర్ చెరువు పరిరక్షణ కోసం రూ.10లక్షల నిధులను సుందరీకరణ పేరిట విడుదల చేశారు.
- సంబంధిత ఇరిగేషన్, జీహెచ్‌ఎంసీ అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం వల్ల అది కార్యరూపం దాల్చకపోవటంతో చెరువు చుట్టుముట్టు ముళ్ల కంచెలు, చెత్తాచెదారం, బండరాళ్లతో మురికి కూపంగా తయారైంది.
- నిత్యం పారిశుద్ధ్య సిబ్బంది కూడా వివిధ బస్తీ, కాలనీల్లో సేకరించిన చెత్తాచెదారం సైతం చెరువు పరిసరాల్లోనే పడేసి నిప్పు పెడుతున్నారు. దీంతో వాహనదారులు, పరిసర ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- పలుమార్లు సంబంధిత అధికారులు చెరువును సందర్శించారు. మినీ ట్యాంక్‌బండ్‌గా సుందరీకరిస్తామని హామీలే తప్ప ఆచరణ మాత్రం శూన్యం.
- వినాయక చవితి, బతుకమ్మ పండుగల సందర్భంలోనే సున్నం చెరువును సంబంధిత అధికారులు సందర్శించి అడపాదడపా సుందరీకరణ పనులు చేపట్టి తిరిగి అటువైపు చూడరు.
- ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువు పరిసర ప్రాంతాలను సుందరీకరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులోని చెత్తాచెదారం తొలగించాలని కోరుతున్నారు. మురుగు చెరువులో కలవకుండా చర్యలు తీసుకొని మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని డిమాండ్ చేస్తున్నారు.

అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత సీఎంకు లేదు

కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు



దయార్‌గూడలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి: దళిత ద్రోహి అయిన కేసీఆర్‌కు దేశంలోనే అతి పెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేదని కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు విమర్శించారు. గురువారం కూకట్‌పల్లి దయార్‌గూడలోని అంబేడ్కర్ విగ్రహానికి సంప్రోక్షణ చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేయలేదని ఆరోపించారు. పవిత్ర భారత రాజ్యాంగాన్ని మార్చాలని కారుకూతలు కూసిన ఈ ముఖ్యమంత్రి ట్యాంక్‌బండ్‌పై 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే నైతిక అర్హత లేదన్నారు. ఇది కేవలం ఎన్నికల స్ట్రాటజీ అని పేర్కొన్నారు.

- తెలంగాణ తొలి ముఖ్యమంతి దళితుడేనని ప్రకటించి, దళితులకు మూడెకరాల భూమి అందిస్తామన్నారు. పోడు భూముల సమస్యను కుర్చీ వేసుకొని తీరుస్తానన్నారు. దళిత బంధు అమలు చేస్తానన్న ముఖ్యమంత్రి ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని విగ్రహావిష్కరణ చేస్తారని విమర్శించారు. దళితులను చిన్నచూపు చూడటం దొరతనానికి, అహంకార ధోరణికి నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లో దళితులందరూ ఏకమై ఈ నియంతృత్వ పాలకుడికి బుద్ధి చెబుతారన్నారు. దళితులకు పెద్దపీట వేసే బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అవినీతి అక్రమ సంపాదనలో కూరుకుపోయిన కేసీఆర్ కుటుంబాన్ని గద్దె దింపుడు ఖాయమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో దయార్‌గూడ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బాలాకుమార్, నాయకుల శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, వినయ్, మహేష్, సంతోష్, కృష్ణ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలకు వడ్డేపల్లి రాజేశ్వరరావు భారీ విరాళం



ఆలయాల కమిటీలకు చెక్కులు అందజేస్తున్న బీజేపీ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు

మోతీనగర్: వివేకానందనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయాన్ని గురువారం కూకట్‌పల్లి బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరామ నవమి సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఆలయానికి 2 లక్షల 16 వేల రూపాయల చెక్కును ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాయితి యాదవరెడ్డి, లక్ష్మణాచారి, గుడిపల్లి గోపి, బొంత హరికృష్ణ, రోణంకి జగన్నాథం, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, చెల్లయ్య, సత్యనారాయణ, కేశవ రావు తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్ జనప్రియనగర్‌లో...

శ్రీరామాంజనేయ త్రికోటేశ్వరాలయం నిర్మాణ పనులను బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనులకు విరాళం చెక్కును అందజేశారు. దేవాలయ పనులను త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు నాగరాజు, ఆలయ కమిటీ సభ్యుడు శ్రీనివాస్‌చారి, మురళి, ఆదిరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు

సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



స్వర్ణధామనగర్‌లో సమస్యలతో కూడిన పత్రాన్ని కార్పొరేటర్‌కు అందిస్తున్న కాలనీ ప్రతినిధులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో సమస్యలు లేకుండా చేయ్యడమే తన ముందున్న లక్ష్యమని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. కాలనీ సంక్షేమ సంఘలతో ముఖాముఖి-సమస్యల పరిష్కారం కార్యక్రమంలో భాగంగా గురువారం స్వర్ణాధామనగర్, రామరాజునగర్ కాలనీలలో అధికారులతో కలసి పర్యాటించారు. అనంతరం సంక్షేమ సంఘల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా కాలనీలలో డ్రైనేజీ, వీధి దీపాలు, ప్రధాన రహదారిలో ప్రమాదంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోటుకు మార్చడం, పారిశుద్ధ్య నిర్వాహణ, నూతన రోడ్ల నిర్మాణం, నూతనంగా వాటర్ పైపు లైన్స్ ఏర్పాటు వంటి సమస్యలపై చర్చించారు. సంబంధిత అధికారులు నోట్ చేసుకుని త్వరితగతిన పరిష్కారించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ, ఏఈ అరవింద్‌కుమార్, శ్రీకాంత్, చైతన్య, అరుణ, తులసీదాస్, కృష్ణతో పాటు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు రాఘవేందర్‌రావు, ఓమారెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రోఖర్‌రెడ్డి, దేవరాజు, మధుసూధన్‌రెడ్డి, ఉదయ్‌యాదవ్, మల్లేష్‌యాదవ్ గడ్డం నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి యాదగిరి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే

కూకట్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాన్ని గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ వారోత్సవాలు ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని అగ్నిమాపకశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు వంటగదిలో గ్యాస్ ఉపయోగించేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు పడుకునే ముందు, ఎక్కడికైనా వెళ్లినప్పుడు సిలిండర్ రెగ్యులటర్‌ని బంద్ చేయాలన్నారు. గ్యాస్ లీక్ జరిగితే కంగారు పడకుండా వెంటనే కిటికీలు, తలుపులు తెరిచి గాలి బాగా బయటకి పోయేటట్లు చూసుకోవాలన్నారు. వెంటనే సంబంధిత వ్యక్తులను పిలిచి సరిచేసుకోవాలని తెలిపారు. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే 101కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు, కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హస్మత్‌పేట చౌరస్తాలో అంబేడ్కర్ జయంతి

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని హస్మత్‌పేట చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వాహిస్తున్నట్లు అంబేడ్కర్ ఆశయ సాధన వేదిక కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 9గంటలకు జరిగే వేడుకలకు ముఖ్యఅతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పాల్గొంటారని పేర్కొంది.

రంజాన్ మాసం చాలా పవిత్రమైనది



ఆల్విన్‌కాలనీ: రంజాన్ మాసం పర్వదినం పురస్కరించుకొని ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, సుభాష్ చంద్రబోస్‌నగర్‌లో పార్టీ మహిళా నాయకులు ఎస్‌కే బీబీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన దవాత్-ఏ-ఇఫ్తార్‌లో విందు కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఆల్విన్‌కాలనీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పౌరాణిక పద్య నాటకం



కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని రామాలయం దగ్గర భారత వికాస్ పరిషత్‌లో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మన్యంకొండ హనుమద్దాసు పౌరాణిక నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని గురువారం కూకట్‌పల్లి మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

విద్యార్థులకు హార్టికల్చర్ పాఠ్యాంశాల బోధన

ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్‌లో పాలీహౌస్ ఏర్పాటు



సాక్షి, సిటీబ్యూరో: బాచుపల్లిలోని ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉద్యానవన తరగతులు, పాఠ్యాంశాలను బోధించేందుకు నగరంలోని పాఠశాలల్లో తొలి అతిపెద్ద పాలీహౌస్ ఏర్పాటు చేశారు. దీనితో పాటు ఒక ఆడిటోరియాన్ని కూడా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. అరుణరావు మాట్లాడుతూ.. నగరంలో ఇంత పెద్ద ఎత్తున పాలీహౌస్‌ను ప్రారంభించి మొదటి పాఠశాల తమదే కావడం సంతోషంగా ఉందన్నారు. 'లిటిల్ గ్రీన్ ఫింగర్స్' పేరిట తమ హార్టికల్చర్ పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధిస్తామన్నారు. ఇందులో థియరీ, ప్రాక్టికల్ తరగతులు కూడా ఉంటాయని, ఉద్యానవనానికి సంబంధించిన పలు అంశాల గురించి తెలుసుకోవడానికి వారానికో తరగతి నిర్వహిస్తామన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఎరువు తయారీ, కలుపు సంహారకాలు పురుగుమందుల వాడకం గురించి తెలుసుకునే అవకాశం కూడా లభిస్తుందన్నారు. మొక్కల పెరుగుదలలో సైన్స్ నేర్చుకోవడమే కాకుండా మొక్కలను తమ వర్ధమాన రైతు మార్కెట్ ద్వారా విక్రయించడం కూడా నేర్చుకుంటారని వివరించారు.

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తాం

మోతీనగర్: మూసాపేట డివిజన్‌లో అవంతినగర్ తోట అసోసియేషన్ సభ్యులతో గురువారం మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా కాలనీలోని అల్యూమినియం విద్యుత్ వైర్లు ఇళ్ల ముందు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. వాటి స్థానంలో బెంచ్ కేబుల్ వైరు ఏర్పాటు చేయాలని కోరారు. కమ్యూనిటీహాల్ షెడ్ నిర్మాణం చేపట్టాలని కోరారు. కాలనీలో మిగిలి ఉన్న రోడ్ల పునర్నిర్మాణం వంటివి చేపట్టాలన్నారు. అదే విధంగా సాయిబాబా గుడి వెనుక నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని సుందరీకరించి ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించాలని కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ సమస్యలను ఎమ్మెల్యే కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీహెచ్ సత్యనారాయణ, సత్యం, అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, రుద్ర గౌడ్, తిరుపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ నాయకులకు దోచుకోవటం అలవాటయ్యింది'



మహవీర్‌నగర్, దత్తాత్రేయకాలనీలో పాదయాత్ర చేస్తున్న రవికుమార్‌యాదవ్, బీజేపీ నాయకులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్ యాదవ్ చేపట్టిన గడప గడపకు పాదయాత్ర మహవీర్‌నగర్, దత్తాత్రేయ కాలనీ ప్రాంతాల్లో గురువారం చేపట్టారు. ఈ పాదయాత్ర ఉపాధ్యక్షుడు రామరాజు, నరేంద్రరెడ్డి, కుమార్ యాదవ్, కమలాకర్‌రెడ్డి, రవీందర్‌రావు, నర్సింగ్ యాదవ్, నరసింహాచారి,అనిత ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఇప్పుడున్న నాయకులు దోచుకోవటం, దాచుకోవటం, పేదవారిపై దురుసుగా ప్రవర్తించటం అలవాటైపోయిందని అన్నారు. డివిజన్‌లో ముఖ్యంగా అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, నిరుద్యోగ సమస్య వంటి అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. వీటన్నిటికి చరమగీతం పాడాలంటే తెలంగాణ కాషాయజెండా ఎగరాలన్నారు. వెంటనే సమస్యలపై సమర శంఖారావం పూరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ మహిళా మోర్చా, యువ మోర్చా,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రంజాన్ తోఫాల పంపిణీ



జన్మభూమి కాలనీలో తోఫాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: పవిత్ర రంజాన్‌ను పురస్కరించుకొని గురువారం రంజాన్ తోఫాలను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ గురువారం ముస్లింలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యువజన అధ్యక్షుడు షేక్ రెహమాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, ఉపాధ్యక్షుడు కాశీనాథ్‌యాదవ్, కృష్ణారావు, షౌకత్‌అలీ మున్నా, ప్రదీప్‌రెడ్డి, కైసర్, తదితరులు పాల్గొన్నారు.

- మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లో గురువారం కార్పొరేటర్ సబిహా బేగం రంజాన్ తోఫాలను ముస్లింలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్వత్‌నగర్ అధ్యక్షుడు బాబా, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, శ్రీనివాస్ యాదవ్, సీనియర్ లీడర్ ఇస్మాయిల్, అమిత్‌భాయ్, సలీం, రఫిక్, వెంకటమ్మ, మనమ్మ, రేవతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.
- మూసాపేట: మూసాపేటలోని జామా మసీదులో గురువారం ముస్లింలకు రంజాన్ తోఫాలను తూము శ్రావణ్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా గోపాల్, నర్సింగ్, శ్రీనివాస్, సప్పిడి శ్రీనివాస్, వేణు, బాబు, సుందర్, మహమ్మద్, అజీజ్, దస్తగిరి, విష్ణు, మనోజ్, అరుణ్, వినోద్, హరిత, సూర్యకళ, రమాదేవి, సంధ్య, సుజాత, అరుణ తదితరులు పాల్గొన్నారు.



జామా మసీదులో ముస్లింలకు తోఫాలు అందజేస్తున్న శ్రావణ్‌కుమార్



అల్లాపూర్ డివిజన్‌లో రంజాన్ తోఫాలు అందజేస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం